# [అ] పుత్రస్య గతిర్నాస్తి

సోమంచి ఉషారాణి



**"హలో రమణా! నేను ఈశ్వరిని మాట్లాడుతున్నాను. అంతా సర్దుకోవడం అయిపోయిందా?**

అలాగే అన్నిటికీ సర్దుకోవడం కూడా అలవాటు చేసుకోవాలి. ఫారిన్‌లో ఉండి వచ్చిన వాళ్ళకి కొంచెం కష్టమే అనుకో! ఇంతకూ అసలు విషయం ఏమిటంటే నువ్వు వంటమనిషిని చూసి పెట్టమన్నావుగా. ఒకావిడని పంపిస్తున్నాను. పేరు జానకమ్మ. ఏమిటీ వింటున్నావా?" ఫోన్‌లో కూడా అవతలి వాళ్ళు వింటున్నారో లేదో కూడా తెలుసుకోకుండా లొడ లొడా మాట్లాడటం కొందరికి అలవాటు.

జానకమ్మ అమ్మపేరు మనసులో అనుకుని, "ఆ... వింటున్నాను చెప్పు" అన్నాడు రమణ ఫోన్‌లో.

"కాస్త బ్రతికి చెడ్డవాళ్ళులే! మొగుడికి పక్షవాతం వచ్చి మంచంలో పడితే, పాపం పెద్దావిడ కష్టపడుతోంది. మీ అవుట్ హౌస్ వాళ్ళకిస్తే నీకు అందుబాటులో ఉంటుంది. వాళ్ళకీ ఏదో సాయం చేసినట్లు ఉంటుంది. ఏమంటావు?" ఈశ్వరి గొప్పగా చెప్పింది.

"అలాగే ఈశ్వరీ! థాంక్స్ ఫర్ యువర్ హెల్ప్!" అన్నాడు రమణ.

ఫోన్ పెట్టేసి అన్యమనస్కంగా కూర్చున్న రమణ దగ్గరకు వచ్చింది రోజీ. ఆమె పేరు సరోజ అయితే ఫారిన్ వెళ్ళాక రోజీగా మార్చుకుంది. అదేమిటో పాశ్చాత్య నాగరికత ఒంటబడితే మనుషులే కాదు, పేర్లు కూడా మారిపోతాయి.

"రమ్! ఇంకా ఏమిటి అలాగే కూర్చున్నావు? షాపింగ్‌కి వెళ్ళాలన్నాను కదా!" అంది రోజీ స్టైలుగా!

రమణ పేరును రమ్‌గా మార్చేసింది. అలా పిలిస్తే బాలేదంటే 'అదే ఫారిన్ స్టైలు! నీకు టేస్టే లేదు' అంటుంది.

"ఈశ్వరి ఫోన్ చేసింది. వంట మనిషిని పంపిస్తోందట!

"వాట్ నాన్‌సెన్స్! వంటావిడకోసం వెయిటింగా! వస్తే వాళ్ళే వెయిట్ చేస్తారులే! కమాన్!" అంటూ బయలుదేరింది రోజీ! ఎదుటివాళ్ళ మాట వినే అలవాటు లేదామెకు.

రమణ ఏది కొన్నా, ఏం చేసినా రోజీకి నచ్చదు. అన్నిటికీ 'నీకు టేస్టే లేదు' అంటుంది. 'అది నిన్ను చేసుకున్నప్పుడే అర్థమైందిలే' అంటాడతను.

"నాకు బాంకులో పనుంది. నువ్వు షాపింగ్ చేస్తూండు" అని రోజీకి చెప్పి, ఇంటికి తిరిగివచ్చాడు రమణ. జానకమ్మ, అప్పుడే ఆటో దిగుతూ, ఆటో వాడి సాయంతో భర్తను క్రిందికి దింపి ఇంటి నెంబరు సరిచూసుకుని, ఆటోవాడిచేత తన సామాను లోపల పెట్టించి, అతనికి డబ్బులిచ్చి పంపేసి, భర్తను లోపలికి నడిపిస్తోంది జాగ్రత్తగా పట్టుకుని.

రమణ గబగబా దగ్గరకు వచ్చి, "అమ్మా! ఎలా ఉన్నావు?" అంటూ ఆమె భర్తని పట్టుకోబోయాడు.

"మీకెందుకు బాబూ! నాకలవాటే" అంది జానకమ్మ నిర్వికారంగా. నౌకరు దారి చూపించగా అవుట్‌హౌస్‌లోకి వెళ్ళి, భర్తను మంచం మీద పడుకోబెట్టి, ఆయనకి మాత్రలూ, మంచి నీళ్ళు దగ్గరగా పెట్టి, వంటపనిలో ప్రవేశించింది జానకమ్మ.

అప్పుడే షాపింగ్ నుంచి వచ్చిన రోజీ తెచ్చిన సామాను నీట్‌గా సర్ది, ఏం వండాలో ఆమె నడిగి వంట చేసింది జానకమ్మ. ఆమె పని తీరు, శుభ్రం, వంటరుచీ చాలా నచ్చాయి రోజీకి.

రమణ చాలా ఏళ్ళకి తృప్తిగా, కడుపు నిండా భోజనం చేసి, ఒకనాటి తల్లి చేతి వంటని గుర్తు చేసుకున్నాడు. ఆవిడ తనని గుర్తుపట్టలేదో, పట్టినా పట్టనట్లు నటిస్తోందో అర్థం కాలేదు రమణకి. తను పలకరించబోయినా వినిపించుకోనట్లు వెళ్ళిపోయింది.

అందరూ తినగా మిగిలిన వంటని, గిన్నెల్లో తీసుకెళ్ళి భర్తకి కలిపిపెట్టి, తను తింది జానకమ్మ. ఆమె గాంభీర్యం చూసి వేదాంతిలా నవ్వుకున్నాడామె భర్త.

* * *

ఈ వయసులో జానకమ్మ పడుతున్న కష్టాన్ని చూసి మనసు కలచివేస్తున్నా, మౌనిలా ఉండిపోయాడు రమణ.

ఒకసారి కాలు జారిపడబోయాడు రమణ. జానకమ్మ పని వదిలేసి పరిగెత్తుకొచ్చి పట్టుకుంది. ఆమె గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు వణకడం రమణ కనిపెట్టకపోలేదు.

రమణని రోజీ తక్కువచేసి మాట్లాడినప్పుడు, జానకమ్మ దవడలు నొక్కి పెట్టి, తన ముఖంలో భావాల్ని తొక్కిపెట్టడం రమణ గమనించకపోలేదు.

రోజీ ఫారిన్‌లోలాగా స్కర్టులు, జీన్స్, టీషర్టులు వేసుకోవడం, జుట్టు కత్తిరించుకుని, మేకప్పు, లిప్‌స్టిక్‌లూ వేసుకోవడం, ఆమె వేష భాషలూ జానకమ్మకి బొత్తిగా నచ్చకపోయినా ఆ భావాలేమీ ముఖంలో కనబడనీయకుండా, ఆమెతో చాలా మెత్తగా మాట్లాడి, తన గౌరవాన్ని నిలబెట్టుకునేది. అందుకే రోజీ కూడా ఆవిడంటే మర్యాదగానే మెసిలేది.

ఒకరోజు జానకమ్మ ఒంట్లో బావుండక లేవలేకపోయింది. రోజీ పనివాళ్ళచేత కాఫీ కలిపించుకుని, జానకమ్మ వాళ్ళకి కూడా పంపింది. ఆ మాత్రానికే జానకమ్మ కాఫీ తాగాక, మెల్లగా పనిలోకి వచ్చి, తన కృతజ్ఞత తెలియజేసింది.

"దానికేముంది ఆంటీ! మీరు ఈ రోజుకి రెస్టు తీసుకోండి. నేను కేరియర్ పంపిస్తాను" అంది అభిమానంగా.

"ఫరవాలేదమ్మా! ఎంత వంటనీ" మెల్లిగా వంట చేసింది జానకమ్మ. అందరి భోజనాలయ్యాక జానకమ్మ వాళ్ళకి కేరియర్ పంపింది రోజీ.

భర్తకి అన్నం కలిపి పెట్టింది కానీ జానకమ్మకి సయించలేదు. అలాగే నీరసంగా పడుకుంది. పనివాళ్ళ ద్వారా తెలుసుకున్న రోజీ డాక్టర్ని పంపింది జానకమ్మ దగ్గరకు. ఆయన పరీక్ష చేసి, మందులు వ్రాసిచ్చి వెళ్ళాడు.


రోజీయే మందులు తెప్పించి, ఎలా వేసుకోవాలో చెప్పింది. కాఫీ, బ్రెడ్ పంపించి, మందులు వేసుకుందో, లేదో కనుక్కునేది.

రోజీ ప్రవర్తన రమణకి ఆశ్చర్యం కలిగించింది. మనసులో సంతోషించేవాడు. 'ఆడవాళ్ళ అంతరంగం అంతుచిక్కని సుడిగుండం!' అనుకున్నాడు.

* * *

జానకమ్మ త్వరగానే కోలుకుని తన పని తాను చేసుకుపోతోంది. ఒకరోజు రమణ మేనత్త సావిత్రి రమణ వాళ్ళింటికి వచ్చింది.

## నేనైతేనా...!?



'వాజ్‌పేయిని చిత్తు చేస్తా'నంటూ రాజకీయ తెరపైకి రావాలని ప్రయత్నించిన మల్లికా షెరావత్, ఎన్నికల్లో ఆయన విజయం సాధించడంతో కాంగ్రెస్, తదితర పార్టీల వాళ్ళని దుమ్మెత్తి పోస్తోంది. 'తనే గనుక వాజ్‌పేయికి పోటీగా ఉన్నట్లయితే ఖచ్చితంగా ఆయన్ని ఓడించి ఉండేదాన్నని, మంచి అవకాశాన్ని వదిలేసుకున్నారని' కొంచెం కసిగానే తిట్టిపోసింది. పదవీ వ్యామోహం అలాంటిది మరి!

రోజీ కాఫీలు తెమ్మని ఆర్డరు వేయడంతో కాఫీ కలుపుకొచ్చిన జానకమ్మని చూసి పలకరించబోయిన సావిత్రిని కళ్ళతోనే వద్దని వారించింది జానకమ్మ. కాఫీలయ్యాక రోజీ ఫోన్ వచ్చిందని అవతలకి వెళ్ళడంతో సావిత్రమ్మ ఉండబట్టలేక జానకమ్మ దగ్గరకెళ్ళింది.

"ఏమిటి వదినా ఇది? ఇన్నాళ్ళూ ఎక్కడున్నారో, ఎలా ఉన్నారో"

"ఉష్! ఇప్పుడేం మాట్లాడకు. మాకిక్కడ బాగానే ఉంది. ప్రశాంతంగా ఉన్న జీవితాన్ని పాడుచేస్తావా?" అంది గుద్దురుముతూ.

"ఏం ప్రశాంతమో! నాకేం నచ్చలేదు. వాడసలు...."

"ఇంకా విషయం మాట్లాడవద్దన్నానా? ఏమీ తెలియనట్లే ఉండు" అంది జానకమ్మ.

"ఏమిటాంటీ జానకమ్మగారు మీకు తెలుసా?" అంటూ వచ్చింది రోజీ.

"అవునమ్మా! ఇదివరకు మా ఇంట్లోనే ఉండేవారు. అందుకని ఎలా ఉన్నారని పలకరిస్తున్నాను" అంది సావిత్రమ్మ.

"రండి! నా నగలు చూపిస్తాను" అంది రోజీ నవ్వుతూ.

"నగలు సరే! పిల్లలేరి?" అంది సావిత్రమ్మ అమాయకంగా.

నవ్వుతున్న రోజీ ముఖం పాలిపోయింది. "అదే బాడ్‌లక్ ఆంటీ! పిల్లలు పుట్టలేదు" అంది దిగులుగా!

"పోనీలేమ్మా ఏదో తెలియక అడిగాను. కంటేనే పిల్లలా? ఎవరినైనా పెంచుకోకపోయారా?"

"ఈరోజుల్లో కన్నబిడ్డలే తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదు. పెంచుకున్న వాళ్ళు సరిగా చూస్తారా? చెప్పండి ఆంటీ?"

అమాయకంగా అడిగినా నిజమే చెప్పావని మనసులో అనుకుని "అలా అనుకుంటే ఎలా? అందరూ ఒకేలా ఉంటారా?" అంటూ సాగదీసింది సావిత్రమ్మ.

"రండి ఆంటీ మేడమీదకెడదాం" అంటూ రోజీ సావిత్రమ్మను తన గదిలోకి తీసుకెళ్ళి, నగలూ, ఏవో ఫోటోలూ చూపించింది.

"రమణ వాళ్ళ అమ్మా, నాన్నా ఎక్కడున్నారో చెప్పలేదా?" ఏమీ తెలియనట్లు అమాయకంగా అడిగింది సావిత్రమ్మ.

"రమణకి తల్లిదండ్రులున్నారా? నాకెవరూ లేరని చెప్పాడే!" ఆశ్చర్యంగా అంది రోజీ.

"అలా ఎందుకు చెప్పాడో నాకు తెలియదు కానీ మీ అమ్మా నాన్నా బ్రతికే ఉన్నారటగా! అనదుగు. ఏం చెబుతాడో?"

"వాళ్ళెక్కడ ఉన్నారో మీకు తెలుసా ఆంటీ?" మెరిసే కళ్ళతో ఆత్రంగా అడిగింది రోజీ.

"నువ్వు ముందు మీ ఆయన్ని అడుగు. ఆ తరువాత సంగతి తరువాత! మరి నేను వెళ్ళి వస్తాను" అని బయలుదేరబోయింది సావిత్రి.

"అదేమిటాంటీ అప్పుడే వెళ్ళిపోతారా? రెండు రోజులుండవచ్చుగా!" అంది రోజీ కన్నీళ్ళతో.

"ఉండేది ఊళ్ళోనేగా! మళ్ళీ వస్తుంటాలే" అంది ఆప్యాయంగా.

"మిమ్మల్ని చూస్తుంటే మా అమ్మని చూస్తున్నట్లే ఉంది" అంటూ బొట్టు పెట్టి, చీర పెట్టింది రోజీ .

"ఆ జానకమ్మకి కూడా రెండు చీరలు కొనకపోయావూ? ఆవిడ చీరలు మరీ చీకి పోయినట్లున్నాయి". అంది సావిత్రమ్మ గడుసుగా.

"నిజమే ఆంటీ! ఆవిడ తీసుకుంటుందో లేదో? ఆవిడకి చాలా అభిమానం ఆంటీ!" అంది తనేదో కనిపెట్టినట్లు!

"అయినా యిచ్చి చూడు. మనింట్లో వంటమనిషి అలా ఉండడం మనకే బావుండదు కదా!" అని వెళ్ళి పోయింది సావిత్రమ్మ.

ఆ సాయంత్రం రమణ వచ్చేసరికి నీట్‌గా తయారై మరీ మూతి ముడుచుకు కూర్చుంది రోజీ.

"ఏమిటో ఈవేళ దేవిగారు చాలా అందంగా కనిపిస్తున్నారు!" కారణం తెలియక పోయినా ఎందుకో అలిగిందని అర్థమై ఆమెను ప్రసన్నం చేసుకోవడానికి ఓ సమ్మోహనాస్త్రం వదిలాడు రమణ.

"మీ అమ్మా, నాన్నా ఎక్కడున్నారు?" సీరియస్‌గా అడిగింది రోజీ.

"అమ్మా, నాన్నా... నాకెవరూ లేరని చెప్పాగా!" అనబోయి రమణ మాట వినబడి, మంచినీళ్ళు, కాఫీ కప్పుల ట్రేతో అప్పుడే అక్కడికి వచ్చిన జానకమ్మని చూసి అతని గొంతు మూగబోయింది.

జానకమ్మకేసి అనుమానంగా, లోతుగా చూసిన అతని చూపు సూటిగా ఆమె గుండెల్లో పదునైన కత్తి దిగినట్లుగా విలవిల్లాడుతూ అక్కడినుండి వెళ్ళిపోయింది.

రమణ మంచినీళ్ళు త్రాగి, కాఫీ కప్పు అందుకున్నాడు. కాఫీ చేదుగా అనిపించింది.

"పంచదార వేయడం మర్చిపోయినట్లుంది" అనుకుని కాఫీ కప్పుతో వంటింట్లోకి వెళ్ళాడు.

"షుగరు వేయడం మర్చిపోయావు. నా జీవితం తీయగా, సాఫీగా సాగిపోవడం నీకు ఇష్టం లేనట్లుంది. అంత కష్టంగా ఉంటే ఇక్కడెందుకు ఉండడం? ఎన్ని వృద్ధాశ్రమాలు లేవూ?" అనేసి అక్కడినుంచి వచ్చేశాడు రమణ.

"ఈరోజు మీ మేనత్త సావిత్రమ్మగారు వచ్చారు. ఆవిడే చెప్పారు. మీ అమ్మా నాన్నా బ్రతికే ఉన్నారని" సూటిగా చూసింది.

"బయటికెళ్ళడానికి రడీ అయినట్లున్నావు. ఉండు నేను కూడా తయారై వస్తాను" అని మాట మార్చి లేవబోయాడు.

"ఆగండి. నా మాటకి సమాధానం చెప్పి వెళ్ళండి" అతని చెయ్యి పట్టి లాగి కూర్చోబెడుతూ అంది రోజీ.

ఆమె మొండితనం సంగతి తెలిసిన రమణకి ఏమని చెప్పాలో అర్థం కాలేదు. 'ఉన్నా'రని చెబుదామంటే 'అబద్ధం ఎందుకు చెప్పా'వంటూ ఇంకేం చెప్పినా నమ్మదు. పోనీ లేరని చెబుదామంటే ఉన్నారని తెలిస్తే విడాకులివ్వడానికి కూడా వెనుకాడదు. ఈ ఇంట్లో ఆస్తి, తనింత పైకిరావడానికి కారణం అన్నీ ఆమే!

రోజీ తల్లిదండ్రులు చనిపోవటంతో ఇల్లూ, ఆస్తీ, బిజినెస్ చూసుకోవడానికి ఇండియా వచ్చేశారు, కానీ తనకసలు ఫారిన్ నుంచి రావడం ఇష్టం లేదు. తన మేనత్తకసలు బుద్ధి లేదు. ప్రశాంతంగా సాగే తన సంసార సాగరాన్ని కల్లోలం చేసింది. పాపం అనవసరంగా జానకమ్మని...

"అమ్మా! జానకమ్మగారు వెళ్ళిపోతున్నారు. మీరు ఏమైనా అన్నారామ్మా?" అంటూ పని మనిషి హడావిడిగా పరిగెత్తుకు వచ్చింది.

---

### గురుదేవో మహేశ్వరః

# మీ సమస్యలకు పరిష్కారాలు

**"వేమనారాధ్యస్వామి'**

**నేను బి.ఎ.చదివాను. రికార్డ్ అసిస్టెంట్ జాబ్ కొరకు గిద్దలూరు మండలం జడ్.పి.స్కూల్ పి.కె.పల్లిలో ప్రయత్నం చేస్తున్నాను. వస్తుందా రాదా? అలాగే రైల్వే స్కూల్లో హైదరాబాద్‌లో అదే పోస్టుకు ప్రయత్నం చేస్తున్నాను. వస్తుందా? రాదా? ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా? రాదా? నాకు వివాహం అయ్యే యోగము ఉందా? ఉంటే ఏ సంవత్సరంలో అవుతుంది? నా ప్రేమ ఫలిస్తుందా?**

**– సి.ఎం.కె., గిద్దలూరు**

గిద్దలూరు మండలంలోనే ఉద్యోగం వచ్చే అవకాశం ఉంది. ఆగస్టు నుంచి మంచి రోజులు వస్తాయి. వివాహం అవుతుంది. అయితే ఆలస్యం. ప్రేమ వివాహమైనా, పరాయి వివాహమైనా మీకు అనుకూలవతి అయిన భార్య లభిస్తుంది. వివాహ విషయాన్ని గురించి ఆలోచిస్తూ మనసు పాడు చేసుకొనవద్దు. ఉద్యోగ ప్రయత్నంలో శ్రద్ధ చూపండి. ఈ రోజుల్లో చాలామంది చదువూ, ఉద్యోగం కన్నా ప్రేమ, పెళ్ళి మీదనే ఆసక్తి చూపిస్తున్నారు. ఏది ముందు ముఖ్యమో ఆలోచించుకొని అడుగు వేయాలి. ఆర్థికంగా బాగున్నప్పుడే, అర్ధాంగిని తెచ్చుకుంటే బాగుంటుందన్న ఆలోచన ఏ కొద్దిమందికో ఉంటుంది. అలాంటి వాళ్ళే సుఖంగా ఉంటున్నారు.

***ఈ శీర్షికకు ప్రశ్నలను పంపేవారు, తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, సమయం, నక్షత్రం, నివసించే ప్రాంతం వివరంగా రాసి మాకు పంపండి. వారం వారం మీ ప్రశ్నలకు "వేమనారాధ్యస్వామి'గారు మీ సమస్యలకు ఉపాసనాబలంతో పరిష్కారాలు చెబుతారు.***

**– ఎడిటర్**



## అనారోగ్యం పాలైన అశిన్!

నటి అశిన్ అనారోగ్యం పాలైంది పాపం! 'మశూచి' సోకడంతో అశిన్ నటించాల్సిన సినిమాలు వాయిదా పడ్డాయట. అనారోగ్యం పాలైన అశిన్ సొంత ఇంట్లోనే ఎటువంటి కార్యక్రమాల్లోనూ పాల్గొనకుండా కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకుంది. కనీసం సినిమా చర్చల్లోనూ పాల్గొనడం లేదని ఆమె స్నేహితులు చెప్పారు.

రోజీ చటుక్కున లేచి బయటికి పరిగెత్తింది. "ఏమిటీ! చెప్పకుండా వెళ్ళిపోతున్నారు? ఎక్కడికి వెళ్తున్నారు?" రోజీ కోపంగా అడిగింది.

జానకమ్మ కంగారు పడలేదు. "మా అబ్బాయి కనిపించి రమ్మంటే వెడుతున్నానమ్మా! మీతో చెప్పే వెడదామనుకుంటున్నాను. చెప్పకుండా ఎందుకు వెడతాం?" అంది తన కాస్త సామానూ మూట కడుతూ.

"ఇన్నాళ్ళూ లేని ప్రేమ ఇప్పుడు వచ్చింది కాబోలు! రమ్మంటే మాత్రం మీరెలా వెడతారు? మీరేం మాట్లాడరేం?" దూరంగా నిలబడి చూస్తున్న రమణని ఉద్దేశించి అంది రోజీ.

రమణకి పచ్చి వెలక్కాయ గొంతుకడ్డం పడినట్లయింది. కుడితిలో పడ్డ ఎలకలా గిలగిలా కొట్టుకున్నాడు.

"వాళ్ళబ్బాయి రమ్మన్నాడు. వెడుతున్నారు! మధ్యలో మనం కాదంటే ఏం బావుంటుంది? వెళ్ళనీ!" అన్నాడు పైకి.

"వాళ్ళబ్బాయి రమ్మంటే వెళ్ళటం లేదురా! పొమ్మంటే పోతున్నారు" సావిత్రమ్మ లోపలి నుంచి వచ్చింది. ఆవిడ వెళ్ళిపోలేదు. ఇలాంటిదేదో జరుగుతుందనే అన్నగారి దగ్గర ఔట్ అవుస్‌లో ఉండిపోయింది.

రమణ కంగారు పడ్డాడు. రోజీ విచిత్రంగా అందరి ముఖాల్లోకీ చూసి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. రమణ సావిత్రమ్మని ఓ ప్రక్కకి తీసుకెళ్ళాడు.

"అత్తయ్యా! నన్ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు. ఇన్నాళ్ళూ వాళ్ళు నేను లేకుండానే బ్రతికారు. ఈ వయసులో అత్తాకోడళ్ళ గొడవా, అపార్థాలూ ఎందుకొచ్చింది? అందరూ ప్రశాంతంగా ఉండవచ్చనీ..."

"వృద్ధాశ్రమానికి పొమ్మన్నావు? ఛీ! సిగ్గు లేదురా! ఆ మాట అనడానికి? వాళ్ళు నిన్ను ఎంత కష్టపడి పెంచారో నువ్వు మర్చిపోయినా నేను మర్చిపోలేదురా! మీ నాన్న స్కూలు టీచరు! తాము తిన్నా తినకపోయినా నిన్ను ముప్పూటలా మేపారు. నువ్వు అడిగినవన్నీ కొనిచ్చారు. ఒక్కగానొక్క కొడుకువని కళ్ళలో ఒత్తులేసుకుని నిన్ను సాకారు. ఒకసారి నీకు యాక్సిడెంట్ అయితే మీ నాన్న రక్తమిస్తే, మీ అమ్మ చాకిరీ చేసి నిన్ను బ్రతికించుకున్నారు. ఆసుపత్రి వైద్యానికి మీ అమ్మ మంగళ సూత్రాలు అమ్మి బిల్లు కట్టింది. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఆవిడ మెళ్ళో పసుపు కొమ్ము ఉంది. తెలుసా నీకు? నీ చదువుకు ఉన్నవన్నీ తాకట్టుపెట్టి నువ్వు డబ్బున్న అమ్మాయితో ఫారిన్ వెళ్ళే సమయానికి కట్టు బట్టలతో మిగిలారు.

ఇంత చేసినా మీ అమ్మా, నాన్నా ఒక్క మాటన్నారా? అక్కడా, ఇక్కడా వంటలు చేసి మొగుడికి వైద్యం చేయించింది ఆ మహా ఇల్లాలు. నువ్వు అని తెలియక వచ్చినా నిన్ను చూసి చలించలేదు. ఎవరికో చేసే చాకిరీ కన్న బిడ్డకే చేయడం, రోజూ నిన్ను చూసుకోగలగడమే మహద్భాగ్యంగా భావించింది తప్ప, నిన్ను పల్లెత్తు మాట అనలేదు. నువ్వు అమ్మా, నాన్నా అని పిలవకపోయినా, ఆ బాధ గుండెల్లోనే దాచుకుంది. కానీ ఈ రోజు వాళ్ళని..." సావిత్రమ్మకి దుఃఖం ఆగలేదు.

"అత్తయ్యా! నన్ను క్షమించండి. మీ అబ్బాయి ఇలాంటివారనుకోలేదు. అందరం ఇంట్లోనే ఉందాం. మావయ్య గారికి మంచి వైద్యం చేయిస్తాము. ఆయన మామూలుగా లేచి తిరుగుతారు. మీకు సేవ చేయవలసింది పోయి ఇన్నాళ్ళూ మీ చేత చేయించుకున్నందుకు నాకు సిగ్గుగా ఉంది. మీరు ఈ ఇంట్లోంచి వెళ్ళిపోతే నా మీద ఒట్టే!" అంటూ జానకమ్మ కాళ్ళ మీద పడింది రోజీ కన్నీళ్ళతో.

"శీఘ్రమేవ సుపుత్రా..." దీవించబోయింది జానకమ్మ సంతోషంగా.

"అహం సుపుత్రికా ప్రాప్తిరస్తు..అని దీవించు వదినా!" అందరూ నవ్వేశారు. ❀

